విషయము నంబరు:- 145 ఃః

విషయము:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - విశాఖపట్నం డాబాగార్డెన్సులో ఆదాయపన్ను విభాగము వారిచే 6వ అంతస్థు భవన నిర్మాణము గురించి.

- - - - - - - -

ఎజెండా నోటు:-

విశాఖపట్నం నగరపాలక సంస్థవారు, విశాఖపట్నంలో డాబాగార్డెన్సులోగల ఆదాయపన్నుల విభాగము వారు 6వ అంతస్థు భవన నిర్మాణమునకై సమర్పించిన ధరఖాస్తును ప్లానులతో సహా నగరాభివృద్ధి సంస్థ విశాఖపట్నం వారికి పంపినారు. వారు పంపిన ప్లానులను కూలంకషముగా పరిశీలించడ మైనది. గతములో ఆదాయ పన్నుల శాఖవారు ప్రభుత్వమువారి ఉత్తర్వులు నం.197ఎమ్ తే 13-2-86 దీ ననుసరించి 5వ అంతస్థును నిర్మించిరి. ఆ ఉత్తర్వులలో భవన నియములలోని ఈ క్రింది నిబంధనలను సడలించినారు.

1. ధరఖాస్తుదారుడు భవనము అనుమతి కోరునపుడు నగరపాలక సంస్థవారికి 2.14 మీ. స్థలమును రోడ్డు విస్తీర్ణమునకు ఉచితముగా అందజేయవలెను.

2. భవనము చుట్టును వదలవలసిన ఖాళీ జాగా బృహత్ప్రణాళికలోని నిబంధనలననుసరించియుండవలెను. ఈ ఉత్తర్వులనను సరించి భవనము ఎత్తు 1.5 మీ. నుండి 1.82 మీ.వరకు అనుమతించిరి. ఇప్పుడు ఆదాయ పన్ను విభాగమువారిచే 6వ అంతస్థు భవన నిర్మాణము ప్రతిపాదించ బడినది. వారు అనుమతి కోరుచూ నగరపాలక సంస్థద్వారా నగరాభివృద్ధి సంస్థ వారికి పంపడ మైనది.

నగరపాలక సంస్థవారు పంపిన ప్లానులను పరిశీలించిన పిదప ఈ దిగువ అంశములను కనుగొనడ మైనది.

| | | | అనుమతించబడినవి | ప్రతిపాదించబడినవి. |
|---|---|---|---|---|
| 1. | కవరేజి | | 50 శాతము | 37.2 శాతము |
| 2. | ఎఫ్.ఏ.ఆర్ | | 1. 5 | 1.01 |
| 3. | ముందువదల వలసిన స్థలము | గరిష్ట ఎత్తు 22మీ. | 8.4 ఎమ్. | 7.86 ఎమ్. |
| 4. | వెనుక వదలవలసిన స్థలము | | 8.4 ఎమ్. | 6.00 మీ. |
| 5. | ఇరుప్రక్కల వదల వలసిన స్థలము | | 8.4 ఎమ్. | 4.46 ఒకప్రక్క<br>3.50 మరియొకప్రక్క |
| 6. | పార్కింగు | | 935 చ.మీ. | 350 చ.మీ. |
| 7. | ఎత్తు | | 22 మీ | 24.20 మీ. |

పైన ప్రతిపాదించబడిన 6వ అంతస్థుభవన నిర్మాణము వదలవలసిన స్థలములను భవనము ఎత్తును అతిక్రమించు చున్నవి. భవనము ఎత్తు నియమముల ప్రకారము 22 మీ.కాగా వారు 24.20 మీ.ఎత్తువరకు ప్రతిపాదించిరి.

పైన చెప్పబడిన పరిస్థితులననుసరించి ఈ పై అంశం ఉడా బోర్డువారి ఆమోదము కొసం ఈ క్రింది అంశములు పెట్టడం జరిగినది.

ఎ. పార్కింగు నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారిచే అనుమతింపబడిన నియములననుసరించి ఉండవలెను.

బి. అగ్ని మాపక శాఖ నియమ నిబంధనలకు లోబడి వుండవలెను.

సి. కేంద్రప్రభుత్వ సర్కారీ భవనముల శాఖ ఛీఫ్ ఇంజనీరు వారు ఆదాయపన్నులశాఖవారు పంపిన డిజైన్లు నిర్మాణముకనుబద్ధమైనదిని హామీ యీయవలెను.

145 Resolved to approve the Building Plan submitted by Income Tax Building at Dabagardens VIth floor and to send the Proposal to Government for consideration subject to the following conditions :

a) Providing of parking requirements as per the rules of VUDA.

b) Observing all fire fitting regulations.

c) Chief Engineer (C.P.W.D) should ensure structural safety of the designs etc.

19/12/87

CHAIRMAN.

డాబా గార్డెన్స్ లో ఆదాయపు పన్ను శాఖవారి
ఆరవ అంతస్తు భవన నిర్మాణం ప్లానును ఆమోదించి
ప్రభుత్వము వారి ఆమోదమునకు ఈ క్రింద ఉదహరించిన
షరతులకు లోబడి సిఫార్సు చేయుటకు తీర్మానించడమైనది

ఎ) నగరాభివృద్ధి సంస్థ నియమాలకు లోబడి పార్కింగ
నకు కావలసిన స్థలములు ఏర్పాటు చేయుట

బి) అగ్ని మాపక నిబంధనలు పాటించుట

సి) చీఫ్ ఇంజనీరు (సి.పి.డబ్ల్యు.డి) వారు
అంతస్తుల ప్లాను నిర్మాణ పద్ధతులలో
తగు జాగ్రత్తలు తీసుకొనవలెను.

19.12.87.